7717

శ్రీరస్తు.

శంకర శతకము.



(శార్దూలములు)

శ్రీకాత్యాయని స్వర్ణదీహృదయ సంసేవ్యా! జగన్నాయకా!
కారిపద్మముఖామరాప్సరస దివ్యస్తోత్ర పాఠాంచితా!
కేశా! గుణనామరూపరహితా! రుద్రా! ముకుందార్చితా!
శ్రీకైలాస నివాస భక్తజన హృచ్చింతామణీ! శంకరా.

పధ్వాంతము జ్ఞానభాస్కర రుచిప్రాబల్యతం బాపఁగా
పాలేశ్వరు పేరఁ గొన్ని హితవాక్కుల్ వ్రాసితి మున్ను నా
పైయుండ నుతించుచున్ గణపతిన్ వాగ్దేవి దచ్ఛేషమున్
పై నొక్క కృతిన్ రచించెద గృపన్ వీక్షింపుమా శంకరా!

దవ్యాసుని సూతునిన్ శుకుని వేర్వేరన్నుతుల్ జేసి యా
నాదం గేలుమొగిడ్చి యాదికవి వాల్మీకర్షికిన్ భక్తిచే
వాదంబొప్పఁగ సంస్కృతాంధ్రకవులం బూజించి యుస్మద్గురున్
నాదప్రౌఢిమ రామకృష్ణుఁ దలంతున్ వాక్సిద్ధికై శంకరా!

రుణ్యంబున బెంచి, విద్యలను మహాగాఢానురాగంబునన్
వం జేసియు నన్ని వేళలను గంటిన్ దెప్పవోలెన్నుచున్
రాబంబున గాంచినట్టి శివలింగయ్యాఖ్య రాజాంబలన్
రిన్నాతలిదండ్రులన్ ముదమునన్ బ్రార్థించెదన్ శంకరా.

తుల్ సెప్పఁగ నెల్లవారు ఘనులే నేడంచు దూషింపకన్
రాతిన్ శాంతశమాది సద్గుణములన్ బుణ్యంబు శౌర్యంబు ప్ర
ఖ్యాతిన్ బొందఁదలంచు మానవులు నిష్కాపట్యమౌ భక్తినీ
తుల్లెస్సం బఠించి తత్ఫలములర్థింపంగ నౌ శంకరా. 5

కావ్యశ్లేషములుం బ్రబంధములలం♦కారాది శాస్త్రమ్ములున్
భవ్యంబైన శృతిస్మృతుల్ దెలియకన్♦బాండిత్యమే లేక నీ
యవ్యాజంపు కటాక్షలబ్ధ హృదయ♦ధ్యానంబు పేర్మిన్ జగ
త్సేవ్యా! పద్యశతంబుగూర్తు నిడుమా♦శీర్వాదముల్ శంకరా
అర్థం బెంతయు తేమిలోభికడ? విద్యాపాండితీజ్ఞానమున్
వ్యర్థంబౌగద నేర్పమింబరులకున్ ♦ బ్రావీణ్యుడౌ గాక; నే
తీర్థం బాడిన నేమిలాభమగు పృథ్విన్ భూతజాలంబులన్
స్వార్థాసక్తిని హింససేయునెడలన్ సర్వేశ్వరా! శంకరా॥
భక్తిం జేయని దెట్టి పూజయిన పుష్పస్తోమముల్ చేటగున్
ముక్తింగోరని వానిజీవితము నీభూదేవి చందంబగున్
వ్యక్తుల్ సోదరమానవాళి సమతన్ బాటింపలేకున్న న
వ్యక్తుల్ నైమరి సాగరాంబుప్రక్రియన్ వ్యర్థుల్ గదా శంకరా।
ఐదూళ్లైన నొసంగ బాండవులు ధర్మాత్ముల్ వెసన్ గోరగ
సూదిన్ మోపినయంత నియ్యననివా క్ర్యూరుండుదుర్యోధను
డేదేనెత్తుక పోయెనే? తుదకు దా♦ నేమాయె? నున్నంత
మోదం బందక లోభతృష్ణలకు దామోహాంధుడై శంకరా
చోరుల్ క్రూరులు సజ్జనాళిధన మెచ్చోనైన దుర్మార్గతన్
జేరందీసిన నిల్వబోదు స్థిరమై♦ చింతింప గీడయ్యెడిన్
వీరుల్ శూరులు వారిరక్షకులె పృథ్విన్ దైత్యుడొండంబుధిన్
దూరన్ వేదములెత్తికొంచుహరియేదున్మాడడే? శంకరా॥ 1
రక్షోనాథుడు లోకకంటకుడు దు♦ర్మార్గుండునై యాహిర
ణ్యాక్షుండీ క్షితిచాపచుట్టవలె జే♦యన్ దుష్టునారక్కసున్
శిక్షింపండె వరాహరూపియగుచున్ ♦ శ్రీవిష్ణువే లోకముం
రక్షింపగ; జయోన్నతిన్ గనరు దు♦ర్మార్గుల్ భువిన్ శంకరా

భక్తాధీనుఁడు విష్ణువంచుఁ గొలువన్ ♦ బ్రహ్లాదునింబట్టి యు
వ్యక్తుండై కినుకన్ హిరణ్యకశిపుం ♦ డబ్బంగి బాధింప న
భక్తుంగావ నృసింహుఁడై వెడలి స్తం ♦ భంబందు రాత్రించ
ముక్తింబొందఁగ గూల్చెఁ జేహరిసురల్ ♦ పూజింపఁగా శం
స్నేహం బె చక, సత్యధర్మములు దా ♦ సీనంబునం జూచు
మోహంబెక్కఁగ దుష్టవర్తనలచే ♦ మూర్ఖుల్ ధనోపార్జ
నాహారంబున కంచుఁ జేతురిలలో ♦ నాపొట్ట లేపుట్టగా
నాహా! తాలఁజనించు కప్పగనదే ♦ యాహారముం శంకరా
భక్షింపంగఁదలంచునొక్కఁడొకటిన్ ♦ బ్రహ్మాండభాండం
వీక్షింపం భయమౌ మఱొక్కనికిదే ♦ విద్యూరమై తోచుఁ
రక్షల్ శిక్షల జీవకోటికిడ ని ♦ ర్మాణం బొనర్తో జగ
ద్రక్షా! దక్షవిపక్ష వీటిగన చిత్రంబీక్షితిన్ శంకరా!
సారంబైన ధరాస్థలిన్ వెలయులెస్సన్ బైరులుం బంట
నీరుం గూర్చపయోధరంబు; సుజనా ♦ నీకంబటుల్ వే
కూరన్ దాన గృతజ్ఞులయ్యెదరికన్ ♦ గూర్యుల్ కృతఘ్నుల్
వారిన్ గ్రోలెడి సైకతస్థలివలెన్ ♦ వ్యర్థుల్ గదా శంకరా
సాహంకారత గర్వులై కుజనులే ♦ సత్కార్యముల్ జేఁ
నూహన్ జేయమి జ్ఞానహీనులయి వి ♦ ధ్యుక్తంబులన్ నేర
సాహాయ్యం బొనరించుటన్ గనుట వీ ♦ సంబైన గుర్తిం
ద్రోహుల్ గారె ధరాతలంబునకు ధిక్కారపాత్ములా శం
దూరాలోచనలేని లోకులెటులో ♦ దుర్వాదముల్ సేఁ
మీరంజాలక నట్టివారి తనకున్ ♦ మేలొక్కఁడు లాసింపక
శ్రీరాముండు వనప్రవాసమునకా ♦ సీతామహాదేవినిన్
జేరంబంపఁడె? లోకనింద యనగా ♦ జాతింపనా శంకరా

ప్రాజ్యోల్లోకహితైక కారణులు సంకేపూర్ణాభి మానంబుచే
రాజ్యంబే నిధనంబు లేని యడుగన్ రావచ్చు సర్వోర్వికిన్
రాజ్యాదుల్ బలిపోలె నిచ్చినను దాన్ రాణించుమహోమార్థమై
స్వారాజ్యంబిచ్చినకైవడిన్ బరహితకే న్యాయంబునన్ శంకరా॥
పాతివ్రత్యము చేత సత్యవతి మున్ బ్రాణేశుతో స్వర్గమున్
ఖ్యాతిం జెందఁగ బొందితోడ యరుగంగా లేదె? సావిత్రియున్
వ్రాతల్ దప్పఁగ నాథుజీవముల సంపాదింపదే కాలుచే
పాతివ్రత్య మహాత్వమెన్నదరమా భక్తార్చితా శంకరా.
దూర్వాసుం డతికోపియంచు మునులెంతో వానిదూషింపరే
గర్వాంధుండతి క్రూరుఁడంచనరె లోకంబెల్ల నారావణున్
గీర్వాణార్థి దధీచి వెన్నముకనే వృత్రార్థమియ్యండె? నీ
యుర్విన్ గీర్త్యపకీర్తులే స్థిరములై యుండుంగదా శంకరా. 20
వైరత్వంబు సగర్వజేయు మనుజున్ వాసిం దొలంగించెడిన్
సారాసార విచార శూన్యతనిడున్ శాంతంబు బోనాడితా
పూరించుంగద క్రోధమున్, పరశురాముండొక్క వైరంబునన్
మేరన్ మీరి వధించెగాదె నృపులన్ మృత్యుంజయా! శంకరా!
కామం బంధుఁడు మోహమగ్నియనివక్కాణింతు నీ రెండిలన్
నీమంబుల్ తలిదండ్రు లాప్తుల బుధానీకంబు బిడ్డల్ పతిన్
భూమిన్ మానధనంబులన్ గనవికే పుణ్యంబుఁ గాక్షింపవిం
దామోహాగ్నిభజించె రాధయును కృష్ణాన్వేషయై శంకరా.
ప్రేమంబమృత భాండమై, క్షుధను దప్పిన్ శోకభీతాదులన్
కామక్రోధములెల్ల జీవతతి నీకే కాలంబు ముల్లోకముల్
నీమంబీర్ష్యల నన్నిటిం గెలిచి మహోన్నిదయ్యో రాగంబులన్
ఆమాహాత్మ్యమెఱుంగ జాలిసను వశ్యంబద్దియున్ శంకరా.

శంకరశతకము.

శా॥ ప్రేమారాధన జేయుమానవులు నుర్విన్ వస్తుజాలంబుల
న్నిమనంబుల్ మరిషడ్రసాన్నములను న్నెమ్మైన సౌధంబులన్
గ్రామాధికృత నెల్లభోగముల నుంగాంక్షింపకన్ జిత్తమున్
దామేకాగ్రతనుంచి ప్రేమకొలుపై కై ధ్యానింతురో శంకర

కారుణ్యం బొకయూటకాల్వరుచులన్ గల్గింపకన్ స్వచ్ఛవ
నీరుం జేర్చెడి బీదసాదలనుమన్నించున్ సదా, మూర్ఖుల!
క్రూరుల్చోరుల నెవ్వరైన గనగాన్ కేటింప దేభేదమున్
ఔరం జేయుచు దాతలోభులనిలన్ బాలించుటన్ శంకరా.

పశ్చాత్తప్త యహింసయెల్లపుడుసు ర్వార్థ్యంబులా కార్య
ల్నిశ్చింతంజరుపున్ దయారసమున న్నీచాత్ములం బ్రోచి
యుశ్చిత్తంబాచరించు పూరియగుగా కన్యాయముం జేయు
యాశ్చర్యంబులం దీసిపోవుధన విద్యాధర్మముల్ శంక
కోపింపంగ బ్రసన్నుడై, యహితులన్ గూర్మినివ్వీక్షించు
పాపంబేమి యొనర్పకన్ బరహితప్రాప్తంబులా కార్య
యేపుణ్యాత్ముడొనర్చి జ్ఞానియయి తా నెల్లప్పుడున్ ధ్యాని
నా పూజ్యార్హుని బ్రాహ్మణుండనదగున్ హంసార్చితా శం

శా॥ వీడంగావలె కామమోహములను ర్విన్ బుద్ధ్యదత్తుం
జూడంగావలె నెల్లజీవసమతన్ జూప్పింపంగానా మదిన్
దాండాయన్ విషయాంబులన్ వెలుచుచున్ దాక్షిణ్యశీలుం
వాండే బ్రాహ్మణుండన్న జెల్లును గదా ప్రజ్ఞానిధీ శంకరా.

శా॥ తృష్ణన్ వీడక సర్వకామవిషయాధిక్యంబులన్ గోర
దూష్ణీభావముగల్గి భూతదయయందున్ దాంజడల్దాల్చి
గృష్ణాయంచుజపించ బ్రాహ్మణుండౌసత్కీర్తిన్ గనన్ గ

దృష్టిం బారఁగఁ దోలుటొప్పుమహిలో నేదేవేశ్వరా! శంకరా!

శా॥ భేదంబెంచక జాతిలోన కులమున్నెవ్వరంచు యోచింపక
న్నీచత్వంబని భాగ్యవంతులనుచు న్నీడించి ప్రేమింపక
న్నాథుల్సజ్జను లార్తకోటియడుగ న్సర్వోపదేశమ్ముల
న్మోదంబొప్పఁగఁ జేయ బ్రాహ్మణుఁడగు న్పుణ్యాప్తితా శంకరా

సాంగత్యం బొనరించినంతనెఱుఁగన్సత్కార్యంబుగాబోదు స
త్సంగశ్రేష్ఠమనోంబుజావిలసితద్ధర్మంబు మూర్ఖాళి కె
బ్భంగి న్గూరలనున్న తెడ్డుగ్రహియింపజాలనట్లే రుచి
న్భృంగీశాది సమస్తదివ్యప్రమథానీకస్తుతా! శంకరా.

దుశ్చారిత్రుఁడు మూర్ఖుఁడెల్లపుడిలన్ దుష్కార్యముల్ బెక్కుల
న్నిశ్చింతం జరుపంగ మేలుఁగనివాఁని న్మెచ్చు; నామీఁద ప్రా
యశ్చిత్తంబుగ పాపపుణ్యఫలమాయారీతుల న్బొందిన
న్పశ్చాత్తాపముఁ జెంది దానిగుడుచున్ప్రజ్ఞానిధీ! శంకరా.

శా॥ స్వర్ణంబా బడబాగ్నిఁ గాల్చి కరుగన్సమ్మెట్లచేఁ గొట్టిన
న్వర్ణంబెంతయు హెచ్చుచుండుగద యట్లబ్భంగి న్యశస్కాములై
నిర్ణీతంబగుసత్యవాక్యపరులై నీచుల్వలెన్ బొంకబో
రర్ణోరాశియుమీఁదఁబడ్డ సుజనుల్ అంబాప్రియా శంకరా.

ఇంకుం డెవ్వఁడు సత్యవంతుఁడిలలో నెన్నుండనంగా హరి
శ్చంద్రుం డంచువశిష్ఠుఁడుం బలుక విశ్వామిత్రుఁడు న్మెచ్చక
గ్రంథాన్వేషణసేసి బెక్కుడుమల న్గల్పించెగాదే హరి
శ్చంద్రుం డొందులజంకిబొంకెనె! యశస్సాంద్రా! శివా! శంకరా.

కర్మంబెంత యవశ్యమో స్థిరమొయెక్కాలంబున న్నీడఁగా
ధర్మంబానొ యెఱుంగఁ బల్కెడిని గీతాశాస్త్రమద్దానిలో

మర్త్యాంబాంతతిలక మ్మహాశయుఁడు సత్కర్మాన్వితుండై దెల్పెన్గనన్
కర్మాధిక్యతఁ బ్రోచి యోగులయినన్ నాకాలాంతమా శంకరా.

శా॥ దారాపుత్రుల బాంధుకోటిహితులన్ దాఁబోషణంజేయు, వి
స్ఫారోదారతశౌర్య సద్గుణములన్ సత్కీర్తి నార్జింపఁగా
వీరుల్దేశహితైక కార్యములను న్నిర్వర్ణేయఁగాఁ గర్మయా
వేరా వైదికకాండ కర్మముగునే? విశ్వేశ్వరా శంకరా.

దుష్కార్యంబుల చేతఁబోదు పరులన్ దూషింపఁడేమాత్రమా
యుష్కాలంబు సమీపమెప్పుడనుచున్ యోగాది కర్మంబుల
న్నిష్కాపట్యతనాచరించి క్రమతన్ నిర్వాణముం జెందెడిన్
నిష్కాముండగు జ్ఞానవంతుఁడిలలో నిన్ గొల్చుచున్ శంకరా.

శా। నీ తేజఃపుంజము లోకరక్షణకు మున్నిట్లై ప్రకాశింపఁడే?
తారానాథ పయోధరాభ్రములు నిత్యార్థంబులం గూర్పఁగా
నాకీర్తిన్ సుజనాళి లోకహితకార్యాసక్తి సత్కార్యము
ల్భారంబైనను జేయ నెంతురు జగత్పాలా! శివా! శంకరా!

సంసారాంబుధిదాటి యింద్రియముల న్స్వాధీనముంబొందియున్
హింసాధర్మము చింతలన్ వదలి భూతేశున్నినుం గొల్వనా
హంసారూఢునికైన నందనిది నిత్యంబైన నీసన్నిధిన్
కంసారాతి సుపూజితా! నరులకున్ గల్గించవే? శంకరా!

నిందింపంగఁ దలంపఁబోక పరుల న్నిష్టాత్ములై ధర్మముల్
సందేహింపక నాచరించి మరి హింసామార్గముం ద్రొక్కకా
సందంబాదుచు నున్నదానికయి తృష్ణన్ వీడు సన్మార్గులన్
జెందన్ రానిఫలంబులు న్నే త్రిజగత్సేవ్యాత్పరా! శంకరా. 40

కారుణ్యంబును సత్యమున్ శమము నిష్కాపట్యముం దాల్మియున్

ధీరత్వంబును నీతివర్తనము దా♦తృత్వంబు శాంతంబు నా
చారంబార్తులరక్షయుం వినయముం♦సౌజన్యముం జ్ఞానముం
శూరత్వంబును గల్గు సజ్జనులకుం ♦ జోద్యంబుగా శంకరా॥

శా॥కోపంబీర్ష్యయు నిర్దయారసము సం♦కోచంబు లోభత్వముం
తాపంబుం కడుదుష్టవర్తనము మాత్సర్యంబు హింసామృషల్
పాపంబుం గుటిలంబు దుర్వినయ మ♦ప్రాజ్ఞత్వ మజ్ఞానముం
దాపైయుండును దుర్జనాళి కెపుడుం ♦ ధర్మప్రియా శంకరా॥

శా॥సంతుష్టిం మితభోగముం గనక లోకస్వాంతతృప్తి లేకున్నచో
చింతల్ గల్గును శాంతిచేకురదు; సౌ♦శీల్యంబుచే మించి వి
శ్రాంతింగల్గి యనర్ఘసౌఖ్యముల కా♦సంజెందఁగా బోక నీ
చెంతం జేరి భజించు మానవులకుం ♦ శ్రేయంబె కా శంకరా॥

శా॥చిత్తంబుం గుణాలిప్సలో నిలుపుచుం దత్స్వీయంబు సత్కర్మకా
యత్తుంగా యొనరించు నాతని కసా♦ధ్యం బేదియుం లేదిలన్
విత్తుం జూడఁగ స్వల్పమయ్యును మహా♦వృక్షంబుఁ బుట్టింపదే?
చిత్తం బట్టియశంబు గూర్చు గుణముల్ ♦ జెల్వారినన్ శంకరా॥

ధర్మార్థంబులు కామమోక్షపురుషా♦ర్థంబుల్ జనుల్ బొందఁగా
నిర్మాణంబొనరించితీవె త్రిజగ♦న్నేతా యొనర్పంగ నా
గర్మల్ ;వీనిని జేయధర్మమగు; ని♦ష్కాముల్నినుం గొల్చుచుం
గర్మాసక్తినివీడ దోషమగునే ♦ కల్పాంతకా! శంకరా॥ 45

శా॥భావంబందుపరార్థవాంఛనిడకన్ ♦ ప్రాజ్ఞుల్మహోత్కృష్టమా
సేవల్సల్పఁగ జీవకోటికి దయా ♦ స్నేహంబులన్ దుష్టులీ
తో ప్రవర్ధిల్లక వాని విఘ్నములకై ♦ దుఃఖాతురశ్రాంతముం
నీవైనన్ గరుణింతొ వారల మహా ♦ నీచాత్ములన్ శంకరా॥

శా॥ పూర్వాలోచనజేసి పల్కినను సం♦ప్రాప్తింపదేయెగ్గు దు
ష్కార్యారంభమువల్ల కీడు వ్యధ ప♦శ్చాత్తాపముల్ గల్గు నే
కార్యంబైననొనర్ప నారసిన దీ♦ర్ఘాలోచనన్ జేసురున్
ఆర్యుల్మెచ్చెడి పూన్కియున్జయము న♦త్యానందమున్ శంకరా.

వ్యాయామంబొనరింపగోరఁడెపుడున్ వ్యాధిన్ గృశించున్ మహా
యాయాసంబునగాంచు నన్నికదలం ♦ డత్యంత దౌర్బల్యుఁడై
చేయంగాదగు కార్యమున్దెలియకన్ ♦ జింతాపరత్వంబునన్
గూడున్ సోమరి కారుమూతపడు సం♦కోచింపకన్ శంకరా॥

ఇల్లాలిందెగనాడి యన్యసతి కా♦మింపన్ బరార్థమ్ములన్
గల్లున్ జూదమువేటలున్ గలుగఁగా♦గాంక్షించుటల్ నిత్యము
న్నుల్లంబందున నిన్నునెంచక మహా♦యుల్లాస గర్వంబులన్
గల్లల్పల్కుట కీడొనర్చుటయు దు♦ష్కార్యంబులౌ శంకరా॥

శా॥ క్రూరత్వంబు దురాశ గర్వమును సంకోచత్వముంగల్గకన్
దూరాలోచన మానముల్గలిగి యెం♦దున్ లోభికాకుండ తా
మారంబోక మితవ్యయంబునుగనన్ ♦ మేలీడు దుఃఖంబులన్
స్థైర్యంబున్ మదిబూను టొప్పుజనుఁడో♦సర్వాత్మకా! శంకరా॥

శా॥ పెక్కుల్విద్యల నభ్యసించునెడనా♦విద్యార్థియొక్కొక్కటే
చక్కన్నేర్చుకమున్నె యన్నికళలన్ ♦ సాధింపఁగా నెంచినన్
చిక్కుల్ గల్గును బుద్ధివైభవముకిం ♦ చిత్తౌట నన్నింట నీ
ఫక్కిన్ మార్చియొకొక్క శాస్త్రమును నే♦ర్వం జెల్లునో శంకరా॥

విశ్వంబందు సమస్తమానవులకున్ ♦ వేమారు గోవుల్కరుల్
అశ్వంబుల్పున కంబులాదిగల తి♦ర్యగ్జంతు సంతానముల్
విశ్వాసంబున గొల్చిసాయపడు నీ ♦ పృథ్విన్ జనుల్నేర్వరే

విశ్వానందకరంబ తత్వమెపుడున్ ♦ విద్వన్నుతా శంకరా॥

శా॥ నీతిన్ ధర్మము సత్యమున్ని లుపకన్ ♦ దేశంబునన్సత్ప్రజా
స్వాతంత్ర్యంబిడక న్నిరంకుశముగా ♦ బాలించుభూపుండు నా
స్వాతంత్ర్యార్థులుకార్యశూరతఁబ్రజా ♦ సత్తాక రాజ్యంబు ని
ర్భీతింగూర్పఁగ జూచి ఖిన్నుఁడగు నిర్వీర్యుండునై శంకరా॥

శా॥అజ్ఞానంబున ధారుణీశ్వరుఁడు రా♦జ్యాంగంబునన్బాధ్యతన్
బ్రాజ్ఞత్వంబు గలట్టిదేశజులకున్ ♦ బాలింప నీకుండఁగాఁ
బ్రజ్ఞన్దేశపు భావిభాగ్యములకై ♦ ద్రవ్యంబు వెచ్చింపకన్
బ్రజ్ఞావంతుఁడుగాడు, పాలితులకున్ ♦ బ్రత్యర్థియౌ శంకరా॥

శా॥శ్రీరామాది మహీపతు ల్ధరణి బా♦లింపన్ బ్రజాభీష్టమున్
దూరాలోచనచేత గన్గొనియు దో♦డ్తో సల్పుచునా ప్రజ్యమున్
స్వారాజ్యంబగునట్లు జేయఁగ బ్రజల్♦ సంతుష్టులై వారలన్
మీరంబోవరు; రాజొసర్పనటులే♦మేలయ్యెడిన్ శంకరా॥ 55

శా॥ కష్టంబుల్సుఖముల్సమంబులుగనే♦కాలాను సారంబుగన్
శ్రేష్ఠుల్పొందియు జింతసేయరెదలో ♦ శీతాంశ స్వర్గంగలన్
నిష్టన్శీర్షమునం ధరించుయు మహానీపాలోకముం గావఁగా
కష్టంబెంచకఁదాల్చవో గరళమున్♦ గాలాగ్నియున్ శంకరా॥

తాలన్రిత్నము కప్పబడ్డ క్రియశా♦స్త్రంబుల్ స్మృతుల్లెస్సఁగా
నాలోకించిన పండితో త్తముఁడు విద్యాశాలలన్ లేకయెం
దేలోభించి నివాసముండుటన ఖ్యాతిన్ బొంద దుస్సాధ్యమై
కూళల్శాస్త్ర విచారశూన్యులకడన్ ♦ గుత్స్యార్థమె శంకరా॥
వేదంబుల్ స్మృతులు న్పురాణములనుం బెక్కుండ్రుశాస్త్రమ్ముల
న్మోదం బేర్పడ తాను నేర్చియుతరుల్ బోధింపఁ బ్రార్థించినన్

వాదంబాడుచుఁ జెప్పరాదనుచు సంప్రాప్తంబులౌ విద్యలన్
బూడిన్ నేతిని జల్లినట్లునుచు దుర్బుద్ధిన్ గనన్ శంకరా.

శా॥ కర్తవ్యంబును గానలేకమదిలోఁ గర్వాంధులై మూఢతన్
ధూర్తుల్ కొందఱు లెక్కసేయరిల పైఁ దుర్మార్గమౌ బుద్ధిచే
నార్తుల్ రక్షణసేయఁగోరి యరుగన్; న్యాయంబు పాలింపఁగా
నార్తత్రాణపరాయణుండవగు నీవాలింపవా శంకరా.

శా॥ బుద్ధుండొక్కఁడహింసమానవ్రతులకున్ బోధించుచుండన్ మహిన్ । క్రుద్ధుల్ కొందఱు చంపఁజూచిరటుల క్రోధంబునన్, వారలన్ । సిద్ధుల్ గాఁగ నొనర్పఁ దేశమిడి తా జేర్పించుకోఁ బెదరన్
సిద్ధుండన్న నతండెకాక యెరుఁడే చింతింపఁగా శంకరా. 60

కాపట్యంబున బూనికోర్కులనుగాఁ గా దైత్యు భస్మాసురున్
పాపిన్ మన్ననసేసి యిచ్చితివి దుర్వార్యంబులౌ వాని స
త్ప్రాపున్ గోరక పార్వతిం గొనఁదలంచుచు నా భస్మాసురుం డాతలన్
నిప్పైకిన్ జనుదేరఁ జూచి పరుదకు న్నీరయ్యెగా శంకరా.

శా॥ కార్యంబుల్ ఫలియించు వేళమిగులన్ గర్వించి మూఢుండిల
స్వార్యాలోచన లేక నిన్నుఁ బరమున్ భావింపఁ డజ్ఞానియై
కార్యంబుల్ సమకూరలేనపుడు తాఁ గష్టంబులన్ బొందఁగ
నార్యానాథ! నినుం దలంచు నెదలో నశ్రాంతమున్ శంకరా

శా॥ సత్యంబౌ ప్రియభాషణంబు బలుకన్ సన్మానమున్ బొంద
నిత్యంబున్ జను; లన్యదూషణము మానిన్ బాగ బో రెవ్వరున్
సత్యంబేనియు, వ్యర్థవాదములిలన్ సల్పం డుప్రాజ్ఞుండు, తా
నత్యౌత్సాహతఁ బల్కుచే మితముగా న్యాయంబులన్ శంకరా

శా॥ బ్రహ్మాండస్థసమస్త జీవతరుణోపాయాగ్ని చంద్రోదయా

బ్రహ్మేంద్రామర సిద్ధసాధ్యగణ సేవ్యా! భక్త సంభావ్యా! సు
బ్రహ్మణ్యా! రవికోటితేజయుత భాస్వద్దివ్యరూపా హరా! నీ
బ్రహ్మానందము నిచ్చి నన్ను కృపతో రక్షింపుమా శంకరా.

శా॥ కర్మాగారమునందు యంత్రమువలెన్ గాలక్రమార్థ నుగ్రై
కర్మాసక్తిని బుట్టి చచ్చి మఱలన్ గర్మిష్ఠి జన్మించు, నీ
నిర్మాణంబున బాడిచక్రమువలెన్ స్థీవుంచు దోర్లున్ సదా
కర్మాతీతుని నిన్ను గొల్వమిని నిక్కమంబునన్ శంకరా. 65

శా॥ ధర్మంబెద్దియు లోకమందున గొఱంతై పోయినన్ భూపులా
ధర్మంబున్ నిలుపంగ నేరకపుడున్ తత్స్థాపనార్థంబుగా
గిర్మిష్టుంపగుదాము బల్కెడిని నిక్కమ్మ్యార్థయోగంబు; నీ
మర్మంబేరు గ్రహింపఁజాలుదురు కర్మాతీత! శ్రీశంకరా!

ఇచ్ఛామాత్రి సృజింపవో మనుపవో యీరేడు లోకంబుల
స్వచ్ఛారిత్రులఁ దీనభక్తతతి సంసారాబ్ధిఁ దాటింపవో!
నిచ్చల్ పాపమొనర్చు క్రూరజనులన్ నిర్మూలముం జేయవో
మెచ్చుల్ గావు యథార్థముల్ బలికితిన్ మేలెంచుమో శంకరా!

అర్కుండున్ శశివీతిహోత్రుఁడును దివ్యాక్షంబులై కొల్వఁగా
మార్కండేయుఁడు మున్నుగాఁగల మహామౌనీంద్ర సేవ్యుండవై
కర్కోటాదిప భుజంగరాజముల నీ కంఠంబునం దాల్చియున్
కోర్కుల్ భక్తజనాళి కిచ్చెదవు పెక్కుల్ ప్రీతితో శంకరా.

శా॥ నిర్మాణంబును రక్షణల్ లయముపుచున్ నిర్మూలముం జేయు నీ
మర్మంబేమొ యెఱుంగఁజాలనుగదా మాయాప్రపంచమ్ముల
న్నర్మాధీనలఁ జేయుచుందువు దుష్కర్మన్ మహాపాపినిన్
దుర్మజ్ఞాంధ? నన్ను బ్రోవఁగదవే తండ్రీ! కృపన్ శంకరా.

శా॥ బ్రాహ్మణ్యనంద మెఱుగఁజాలని నరుల్ బ్రాహ్మణ్యు లెట్లౌదురీ
బ్రహ్మంబున బ్రాహ్మణుండగునెయో వ్యాప్తైన జన్మంబున
న్బ్రాహ్మణ్యంబునియె బ్రాహ్మణుండగును విశ్వామిత్రునింబోలి సు
బ్రహ్మజ్ఞుండెప్ప నీవెఱుంగనిదియే బ్రాహ్మణ్యతా శంకరా.

చన్నులాకాంత ముఖాబ్జము గని [illegible] కామాగ్నిచే
కన్నుల్గానక యోధరాధర [illegible] హారము గోరు మదిన్
భిన్నుండౌనని సుప్రశస్తమయి [illegible] పులున్నన్న న
స్మన్ని [illegible] త్వదీయ కరుణామాత్రమ్మున్ [illegible] శంకరా

ఎన్నో జన్మములెత్తియు [illegible] హీని కెన్నో యెఱుంగన్నమీ
మున్నే నపదసేవ చేసి యుపడీ మోక్షంబు సిగ్గించదే
[illegible] భవా [illegible] యొకులు [illegible] తుసో ఓవ! ఆ
[illegible] శంకరా॥

శా॥ [illegible] బుల న్మానసుల్
యు[illegible] బుగాగా స్థితి
[illegible]
సు[illegible] శూలాయుధా శంకరా॥

వార్ధక్యంబులు [illegible] మమాకమ్మున్
ని[illegible]
గా[illegible]
మ్మా[illegible] శంకరా॥

శా॥ సత్యాసత్య [illegible] సామాన్యమున్నమ్మియున్
నిత్యానిత్య [illegible] నిత్యంబునిన్ గొల్వఁగా
మృత్యుం జాపిన మే[illegible]నుచు నామేలొ[illegible] సకడన్

భృత్యత్వంబున వచ్చినాఁడ దయతో♦వీక్షింపుమా శంకరా. 75

శా॥ అర్థంబేమియుఁగోర రత్నఖచిత♦మ్మౌ స్వర్ణభూషాదులే
నర్థింపన్, కరిఘోటకాదులను నే♦నాశింప, నే సంపద
ల్వ్యర్థంబౌ గద ప్రేమనిచ్చిననునీ♦ధ్యానంబు గాంక్షించెదన్
ప్రార్థింతున్ భవదీయసేవనిడఁగా♦పల్మారిలన్ శంకరా.

శా॥ ముల్లోకంబులు, వెల్గుజీకటులు నీ♦భూమ్యాకసంబుల్ తరుల్
నీళ్లున్ సాగరసప్తము న్కులగిరుల్♦నీరేజమిత్రాగ్నులున్
రాళ్లు న్నిప్పలు, చంద్రతారకలు నీ♦రాత్రుల్ పవల్వాయువుల్
యెల్లన్నీకువిలాసము ల్దెలిపెడిన్♦మృత్యుంజయా శంకరా.

శా॥ నీకారుణ్యము జన్మమృత్యుజరల♦న్నిర్మూలముం జేసి ము
ల్లోకాతీతము శాశ్వతంబుగ గనీ♦లోకంబునుం జేర్చు సు
శ్లోకుల్ మానుల సర్వదేవతల జి♦ష్ణున్ విష్ణు దర్శింపఁగా
సాకుంగావె త్వదీయభక్తులకిడ♦న్సర్వేశ్వరా శంకరా.

శా॥ బాలుండాచనినైన ప్రేమఁగఁనకన్♦పట్టిన్ వధింపంగ శ్రీ
యాళుం గోరితివెంత దాష్టమతివో♦ఆమాంసమే గాక నీ
కేలాగైనను జిక్కదే తదితరం♦బేలా మదిన్ దోచదో
వేళాకోళముగాఁగ నెంచక దయ♦న్వీక్షింపుమా శంకరా!

శా॥ ధీరోదాత్తులు లోకపావనులు పృ♦థ్వీన్యేకపత్నీవ్రతు
ల్గారే? నీకు సతిద్వయంబలరియున్♦గామ్యార్థము ల్దీరవో?
జారత్వం బతినీచము న్జెలఁగియున్♦జక్రాయుధున్మోహనా
కారంబెత్తఁగఁ గూడితీవు తగునే♦కామాంధతల్? శంకరా॥

శా॥ భక్తుల్ కోర్కులుగోరరే? దివిజుల♦న్ప్రార్థింపరే? సంపద
ల్మ కీర్తిన్దారసుతాదుల, న్యశము నీ♦భూమండలంబైన నా

సక్తిన్వేడిన నియ్యలేగరుణ? దాసత్వం బొనర్పంగ, నే
భక్తుల్గోరిరె బాణుమాడ్కి? నడుగ న్బాలింతురే? శంకరా॥

శా॥ముల్లోకంబులు తల్లడం పడఁగ నీభూమ్యాకసంబుల్మహా
కల్లోలంబయి యూగలాడ దివిజుల్గాంపింప కంధాళి ఘూ
ర్ణిల్లన్గా త్రిపురాసురత్రయము ధాత్రి న్దుష్టకార్యంబుల
న్బెల్లుఁజేయఁగ వారిగ్రంచితి ప్రజాప్రీత్యర్థమై శంకరా॥

శా॥ కర్ణంబుల్ కలుషార్థచారితములన్ దగ్గా క్షీణమనేత్రంబులా
స్వర్ణాలంకృత దివ్యసుందరులనేవాంఛించు, హస్తంబులా
వర్ణింపన్ రమణీమణీ స్తనగిరుల్ పట్టస్పృశియింపంచు, నీ
పూర్ణాఘమ్ముల నెట్టులింక వెడలంబోగొట్టెదో! శంకరా।

అజ్ఞానంబున గొంతపాపియముసుదార్వ్యమోహాంధాత్మతన్
బ్రజ్ఞాబుద్ధి ధనార్జనంబునకు భాగ్యాలోలతం గొంత స
ర్వజ్ఞున్నిన్గనలేక ప్రాయమిటుల న్వ్యర్థంబయె న్గావన్
విజ్ఞత్వెచ్చెడి నీదుభక్తినిడవే విశ్వేశ్వరా! శంకరా।

శా॥ భక్షించెనె స్మశానవాటికలలో వాసం బొనర్పంగ, దా
రిద్రింబౌను దిగంబరత్వమున నే రేయిం జరింపంగి, నీ
చిదాపంబును వెండికొండ నిలనే పిచ్చుండు గాజేసి, నీ
కౌదర్యంబేమయె?భక్తిలోలురకు నార్భాటంబు లేల?శంకరా.85

శా॥సర్పంబుల్ ఘనతారహారములుగా సంపాదనంజేసి కం
దర్పున్ గూల్చితినంచు గర్వమున నో ధ్యానించు సద్భక్తులన్
గార్పణ్యంబున జూడరావు తగునే? కారుణ్యశీలుండవై
జేర్పన్ భక్తుల మోక్షమార్గమునకున్ శ్రేయంబగున్ శంకరా

శా॥కాంతేయుండొకఁడాజ నిన్ను గెలువంగా వానికర్పించితే

సంతాపంబును లేక పాశుపతము౯ శౌర్యంబు బోనాడి; ర
వ్వంతైన న్గనవేమి కోపమెదలో నాశ్చర్య మిట్లుండియు
స్వాంతం బొప్పఁగ గూల్చితా త్రిపురముల్ బాహాటత న్శంకరా.

శా॥ బేరం బాడి ధనంబు గూర్చు వణిజుల్ ప్రేమించి యర్థున్నల౯
గోర౯ వారికొసంగు నీచెలియు నీకున్నూర్మి నియ్యండె యె
వ్వారి న్భిక్షుకొసంగ గోరకుము సర్వజ్ఞా యిటుల్ బల్కునా
నేరంబుల్ క్షమియించి బ్రోవఁగదవే నిత్యాభిధా! శంకరా!

శా॥ మాత్సర్యంబున గన్నుగానక భువిన్ పాపంబులం జేసి, నీ
వాత్సల్యాభయదాన సంగ్రహము సంప్రాప్తంబు కాగోరి యు
ష్మత్సామీప్య విలోకనార్థినయి సంభావింతు సద్భక్తిచే
మత్సంసార పయోధినుండి తరియింపం జేయవే శంకరా॥

శా॥ అన్నా! నీచరణారవిందముల నాకర్పింపఁగాఁ జూపవే
కన్నుల్గప్పెల దీనుఁగాంతు నిక నీ కారుణ్య మాత్రమ్మునన్
న్మన్నింపంగ నసహ్యపడెచుఁ దలఁ దోనేమ త్సేవ లాసింపక
న్విస్మృతి లోకులు నవ్వరే సుతుల సప్రీతి న్గనన్శంకరా॥ 90

శా॥ బిచ్చంబెత్తి వసించు నీకు సతులున్ జంద్రుండు బిడ్డల్ గలా
రెచ్చోనైనను మీకెగష్టముగు నాకేమిత్తు వింక న్మహి
స్వచ్ఛారిత్రుఁడ వంచుఁ జెప్పఁబడు నీ సాన్నిధ్యముం గోరు నా
కిచ్చో దర్శనమిచ్చి బ్రోవఁగదరా యింపారఁగ న్శంకరా.

శా॥ ఐశ్వర్యంబుల సన్నిదాచి మమత న్నార్తాళి కందింతు నీ
విశ్వంబందున నీదు భక్తులదమూర్తి ప్రేమంబులం బ్రోతువా
విశ్వాతీత! సమస్త మానవులకు న్విజ్ఞానముం గల్గఁగా
[illegible] కేంగమోడ్చి మిగుల౯ ధ్యానింతు నిన్శంకరా

శా॥ చూడంగోరిన కానరావు జగతిన్ ♦ చోద్యంబు నీమాయలే
వాడంజూచిన గల్గుచుండు గదరా ♦ భక్తార్చితా! నాకు నీ
జాడంగాంచఁగ శక్తిలేమిగుర్తన్ ♦ సంతాపముంగల్గె నీ
వాఁడన్నిదగు దర్శనంబుకొఱకై ♦ ప్రార్థించెదన్ శంకరా.

శా॥ నీవిశ్వేతుకజాయమానకరుణా ♦ నీరమ్ముల్మలం డేఁ గృత
స్నానుండయ్యెడు వానిభాగ్యమిలనే ♦ సంపన్నుఁడైనన్ సరే
భానుండా ధనమందుఁ బొందఁగలఁడే?♦ బ్రహ్మాదిసేవ్యుండవై
యీవని భాగ్యనిబ్రోవ వేగఁజను దేవిమ్మౌ! యీశ్వరా! శంకరా!

శా॥ విశ్వంబంతయు శాశ్వతంబనుచు నే♦విజ్ఞానశూన్యుండనై
విశ్వాసంబున నమ్మి దానిదయకై ♦ వీక్షించి యేమాత్రమున్
విశ్వేశుండగు నిన్ను గొల్వమి నెదన్ ♦ భీతిల్లెదన్ సిగ్గుచే
విశ్వాతీత యనుగ్రహింపదగదే ♦ విజ్ఞానిగా శంకరా॥ 95

రుద్రాక్షల్మరిభూతిఁ దాల్చినను చిద్రూపాత్మ యెల్లప్పుడున్
భద్రంబుల్ సమకూర్తువంచు జనము ♦ ల్బల్కంగ విందల్లె నీ
సద్రూపంబుఁ దలంచువారలకు నీసాన్నిధ్యముంగూర్చు నీ
రౌద్రంబేమియు జూపకయ్య భుజగా ♦ లంకార శ్రీశంకరా॥

శా॥ నీలీల ల్మహిమాతిరేకములు వర్ణింపంగ నాశక్యమే?
కైలాసంబాకచేత రావణుఁడు వీ♦కన్ లేపగర్వాంధుఁడై
యాలోగన్గాని మత్సరంబణఁప పా♦దాంగుష్టముం ద్రొక్కి నీ
బాలింజొచ్చిన బ్రోచినాఁడ వపుడా♦పాపాత్మునిన్ శంకరా॥

చిత్తంబా యతిచంచలంబు నిఁక నా♦జీవంబులామెప్పుడో
మిత్తింజేరు, జరాదిరోగములచే ♦ మేనా యనిత్యంబు, నే
బత్తిన్ వేడెద నిప్పుడే యమభటుల్ ♦ పైకొన్న కాలానసీ

వృత్తాంతంబుం దలంతునో తలంపనో? విశ్వేశ్వరా! శంకరా॥

శా॥పుత్రుల్ భ్రాతలుసర్థవంతులకుసంపూజ్యంబె దారిద్ర్యతన్
చిత్రింబేమొ కుటుంబ వృద్ధియగునే ♦ శ్రేయంబు సుజ్ఞానికిన్
నేత్రానందము గ్రుడ్డివారలకు, నే ♦ నీమంబులున్ లోకులన్
ధాత్రిన్ గల్గవు దాతకున్ ధనము నీ తంత్రంబునన్ శంకరా.

శా॥నీవాత్సల్యము సర్వలోకములకున్నిత్యాను సంధాయియై
కావంజాలెడు సిద్ధసాధ్యసురలన్ ♦ గంధర్వ యక్షాదులన్
నీవాగామృతధార గోరియెకదా నిత్యంబు కేల్మోడ్చెదన్
రావే యీశ్వర! పల్కరించఁగదవే! రామార్చితా! శంకరా!

శా॥ ఓంకారంబు స్వరూపమై వెలుఁగసత్తోల్లాసియై గౌరివా
మాంకంబందునసించియుండుపర్మిథుల్ మాహాత్మ్యమున్నాటనా
శంకల్ సంకటముల్ దొలంగ కృపతో ♦ సాక్షాత్కరింపంగదే
లంకేశార్చిత! నందివాహనుఁడవై కైలాసవాస్యాతన్ శంకరా.

శా॥గారింబెండిలియాడి కాంచితివపఖ్యాతిన్ నదాచార సం
స్కారంబేమియొసర్పలేమి నినుదాకర్ణించుమ్మాగా లోకవి
స్తారంబెల్ల వివాహముల్ నెరపి కష్టంబుల్ గడుం గాంచి సం
స్కారంబుల్ తలపెట్టినారలుగదే ♦ సర్వేశ్వరా శంకరా.

శా॥తల్లుల్ దండ్రులుభార్యలాప్తజనముత్తల్మామలున్మిత్రముల్
పిల్లల్ బందుగులంచు మానవులిలన్ ప్రేమించి రాగాంధులై
యుల్లంబందున నిన్ను నెంచరకటా ♦ యున్మత్తులై మూఢులై
యుల్లాసంబునకైన, వారిగతులన్ యోచింపవో శంకరా.

శా॥ పుట్టంజాపఁగఁ గాంతులేదు నిరతంబున్ నీపదాబ్జంబులన్
బట్టంబూజలొనర్పఁగా నినుజపింపంగోరు చిత్తంబునే

నట్టుల్ నీచరణంబులం గొలుచుచున్ ధ్యానించెదన్ శైలరాట్
పట్టిం గూడియు జేర్చనయ్య ననునీ ♦ భక్తాళిలో శంకరా.

శా॥ ఉన్మత్తుండయి కామమోహముల చే నుల్లాసియై దేహితా
జన్మంబెత్తి నదౌ ప్రయోజనము నే ♦ చందంబునం గూర్చకన్
సన్మానింపక పూజ్యులన్ యశము స్వీ♦షణ్మాత్రముం బొందకన్
సన్మార్గంబుల బోక నిన్ను దలపం ♦ జాలండిలన్ శంకరా.

శా॥ రాగద్వేషగుణాదులన్ వశమొనర్పం జాలకున్నన్ మహా
యోగుల్ సైతము నిన్ను నెందరిలలో ♦ యోచింప సద్భక్తిచే
నీగమ్యార్థ మెఱుంగగావలయుగా ♦ నీలేనిచో సాధ్యమే ?
నాగాలంకృత! దిక్కు నీవెగదరా? ♦ నాబోంట్లకున్ శంకరా.

శా॥ రాకాచంద్ర దినేశ తారకములగా ♦ రాణింప బ్రార్థించుచున్
లోకైక ప్రభవాబ్జ పాదదర్శిన్ ♦ లోకేశ్వరుండాద్యుండౌ
నీకారుణ్యసుధారసంపు జవిచే ♦ నేబూర్తి గావించితిన్
సాకల్యంబుగ జిత్తగించియటులా ♦ శ్వాసించుమా శంకరా.

భా॥ ఘాత్రస్ఫూర్జిత కొత్త పాశజలధిన్ ♦ జన్మించి భావాఖ్యచే
ధాత్రిన్ గమ్మకులంబునందు నిటు సద్భక్తిన్ సమర్పించితిన్
స్తోత్రంబుల్ మఱినీతిపద్యముల నిం♦దున్ వ్రాసి నీకిప్పుడే
సుత్రామాది నిలింప పోష! కరుణం ♦ జూడంగదే శంకరా ॥

సంపూర్ణము.

4పుట	8 పంక్తి	దరమూ(తప్పు)	దరమా(ఒప్పు)
9	1	పూర్వాలో	
10	16	ధరించుయు	